
# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



మంగళవారం /జూలై 11 / 2023

https://vijayamdaily.com


# చిన్నారులను చిదిమేసిన కసాయి తండ్రి







## మద్యం మత్తులో కొడుకు, కూతుర్ని చంపేసిన తండ్రి

- గొంతునులుమి, నేలకొసి కొట్టి హత్య చేసిన దుర్మార్గుడు
- దుప్పట్లో మూటకట్టి శివరాం గోపాల్
- కన్నుమూసిన చిన్నారులు పార్నపు రామకృష్ణ( 7) పార్నపు. ఆరాధ్య (6)
- శోకసంద్రంలో కన్నతల్లి ఏసుమణి, కుటుంబ సభ్యులు
- మధిర మండలం రాయపట్నం గ్రామంలో దారుణం

➤ వివరాలు 05లో..

(మధిర/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులు.. 7, 5 ఏళ్ల వయస్సు.. తెలిసి తెలియని మన స్తత్వం.. అలాంటి చిన్నారులను కన్న బిడ్డలి ద్దరు కసాయి తండ్రి చేతిలో బలైయ్యారు. గొంతు నులుమ్యాడు.. చనిపోలేదని నేలకేసి కొట్టాడు.. చనిపోయారని దుప్పట్లో పెట్టి కట్టేశాడు.. ఒక మూలన పడేశాడు.. తన పిల్లలు కనిపించడం లేదని డ్రామకు తెరలేపాడు.. వీడ్నేమనాలి.. కసాయి తండ్రి అనే దానికంటే కండ్లులేని కబోది అనాలా..కల్మషం లేని తండ్రి అనాలా.. కటినాత్ముడు అని అనాలా..

# నిన్న వేడుక.. నేడు విషాదం

- కాంగ్రెస్ నేత మానుకొండ రాధాకిషోర్ ఇంట విషాదం
- గుండెపోటుతో తన కుమారుడు మృతి
- జిమ్ చేసుకుని ఇంటికి వచ్చిన తరువాత కుప్పకూలి పడిపోయిన శ్రీధర్
- సంతాపం ప్రకటించిన మంత్రి, ఎంపీ, కాంగ్రెస్ నేతలు భట్టి, రేణుక, పొంగులేటి

(ఖమ్మంప్రతినిధి - విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధాకిషోర్ ఇంటా విషాదం నేలకొంది.



➤ వివరాలు 05లో..

## రైల్వే లైన్‌పై రైల్వే మంత్రికి

# ఎంపీ నామ లేఖ

## ప్రతిపాదిత రైలు మార్గాన్ని జిల్లా బయట నుంచి నిర్మించాలి

- రైలు మార్గంపై పునః పరిశీలన చేయాలి
- రైతులకు నష్టం జరిగితే సహించేది లేదు
- సానుకూల నిర్ణయం తీసుకోవాలి
- వర్షాకాల సమావేశాల్లో రైల్వే లైన్ పై మాట్లాడతా
- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్టవ్‌కు ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ



ఖమ్మం, జూలై 10 (విజయం న్యూస్): ఖమ్మం జిల్లా మీదుగా ప్రతిపాదించిన డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వీనీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ ను జిల్లా బయట నుంచి నిర్మించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఎంపీ నామ కేంద్ర రైల్వే మంత్రికి ఈ లేఖ రాశారు. అనేక సమస్యలకు నెలవైన ప్రతిపాదిత రైల్వే లైన్ పై బాధిత గ్రామాల రైతులు, ప్రజలు, పేదలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేస్తున్నందున ఈ రైల్వే లైన్ నిర్మాణం పై పునఃపరిశీలన చేయాలని నామ రైల్వే మంత్రిని కోరారు. ప్రతిపాదిత రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ ప్రభావిత గ్రామ పంచాయతీ లు చేసిన తీర్మానాలు, ప్రజా ప్రతినిధుల నుంచి స్వీకరించిన ప్రాతినిధ్యాలను పరిగణలోకి తీసుకొని , సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ రైల్వే లైన్ వల్ల ఖమ్మం జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఖమ్మం జిల్లా రైతులకు, ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదని, ఈ విషయంలో తాను రైతు పక్షంగానే ఉంటానన్నారు.

➤ వివరాలు 02లో..




## నీచ రాజకీయాలు

# పొంగులేటి నైజం

- ప్రజల గుండెల్లో నిలిచింది పువ్వాడ పేరు
- ప్రతి యువకుడు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి
- సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది.
- నేటి వరకు మొత్తం 259 మందికి లైసెన్స్
- ఎల్ఎల్ఆర్ లు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

నీచ రాజకీయాలు కేరాఫ్ అడ్రస్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని, వారిలా తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం మేము కాదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో అభివృద్ధి పనులు, అనేక సమస్యలు పరిష్కరించపడ్డాయని, కొంతమంది వాడ వాడలో పువ్వాడ ఉండదు అని పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని పేర్కొన్నారు.

➤ వివరాలు 05లో..

# గ్రీవెన్స్ డే దరఖాస్తులను పరిష్కరించండి

**అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూలై 10(విజయం న్యూస్):** గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం నుండి నల్లగట్ల నాగరాజు, తాను వికలాంగుడినని, ఆర్థికంగా చాలా బాధలో ఉన్నట్లు, తన పిల్లలు ఇద్దరికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద అడ్మిషన్లు ఇప్పించగలందులకు కోరగా, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ పరిధిలోని త్రాగునీటి బోర్ ను ఒక వ్యక్తి ఆక్రమించి, మోటార్ ను ఏర్పాటు చేసుకుని వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని పరిశీలించి, తగుచర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండల కేంద్రం నుండి షేక్ గౌసుద్దీన్, తనకు వికలాంగుల కేటగిరీ ఆసరా పెన్షన్ వచ్చేదని, తన ఆధార్ కార్డ్ లింక్ చేసిన నాటి నుండి నిలిపివేశారని మంజూరుకు కోరగా, డీఆర్డీఓ ని విచారణ చేసి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లాడ మండలం ముద్దునూరు గ్రామం నుండి ఇమ్మడి రామకృష్ణ, తాను గతంలో ఎంపిడబ్ల్యు గా పనిచేసేవాడినని, తనను అకారణంగా, సమాచారం ఇవ్వకుండా విధుల నుండి తొలగించారని, విధుల్లో తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వాలని కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని విచారణకై ఆదేశించారు. తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామం నుండి సూదా నర్సింహారావు, తమ కుటుంబ సభ్యుల పేరా, సర్వే నెంబర్ 211అ/1 లో 0.35, 212 లో 1.16, 178 లో 2.04 ఎకరాలు పట్టాదారు పాస్ బుక్ కలిగియున్నామని, కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరగా, తల్లాడ తహసీల్దార్ ను తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామ వ్యవసాయదారులు సర్వే నెం. 356, 357 లలో ఇర్రిగేషన్ అధికారులు రియల్ ఎస్టేట్ కు ఇచ్చిన ఎన్ఓసి ని రద్దు పరచాలని, స్లాబ్ కల్వర్ట్ నుండి సాఫీగా యధావిధిగా చెరువులోకి నీరు వెళ్లే విధంగా చేయాలని కోరగా, పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని ఇర్రిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి రాయపాటి నిశాంత్ తనకు గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి సీటు ఇప్పించగలందులకు కోరగా, గురుకులాల ఆర్సీవోను పరిశీలించి తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం మల్లుపల్లి నుండి గుగులోతు నర్సింహారావు, తాను 7 సంవత్స



రాల నుండి అడవి భూమిని సాగు చేసుకుంటున్నట్లు, ఆర్వోఎఫార్ క్రింద దరఖాస్తు చేసుకున్నట్లు, పట్టా ఇప్పించాలని కోరగా, జిల్లా అటవీ అధికారిని విచారించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కొడుమూరు నుండి ఎన్. తిరవయ్య, తాను దళితబంధు క్రింద రూ. 5 లక్షలతో ఫోటో కెమెరా తీసుకున్నట్లు, మిగతా రూ. 5 లక్షలు రెండో విడత మంజూరుకు కోరగా, ఇడి, ఎస్సి కార్పొరేషన్ కు తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం మాటూరుపేట గ్రామ రైతులు, వర్షపు నీరు క్రిందకు వెళ్లక, భూములు చెరువుల్లా తయారు అయ్యాయని, పైన కట్టలను తొలగించి, వర్షపు నీరు క్రిందకు వెళ్లేలా చేయాలని కోరగా, ఇర్రిగేషన్ అధికారులు పరిశీలించి, తగుచర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం చిన్న మునగాల నుండి పాపగంటి బజారు, తాను గత 4 సంవత్సరాల క్రింద నిర్మించుకున్న రేకులషెడ్డు కు జీవో 58, 59 క్రింద దరఖాస్తు చేసుకున్నట్లు, ఇంటి నెంబర్, నీటి కనెక్షన్ ఇప్పించుటకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యలకై ఆదేశించారు. నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామం నుండి జిడుగు సాంబశివరావు, తనకు సర్వే నెం. 214/1/2/2, 215/ఇ/1/1 లో పాస్ బుక్ లో ఇనాం అని వస్తే, ధరణి ద్వారా క్లియర్ చేసుకున్నట్లు, తర్వాత బ్యాంక్ లోన్ కొరకు దరఖాస్తు చేయగా, నో రికార్డ్స్ ఫౌండ్ అని వస్తుందని తగుచర్యకై కోరగా, ధరణి సూపరింటెండెంట్ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పిల్లోడు ఇటలీకి దత్తత

**పిల్లలు లేని దంపతులకు దత్తత ఒక వరం**

**ఖమ్మం పిల్లాడ్ని దత్తత తీసుకున్న ఇటలీ వాసులు**




ఖమ్మం, జూలై 10 (విజయం న్యూస్): పిల్లలు లేని దంపతులకు దత్తత ఒక వరమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా ఖమ్మం జిల్లా బాలల సంరక్షణాలయంకు చెందిన బాబును కారా నిబంధనల మేరకు చట్ట ప్రకారం ఇటలీ కి చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గల 18 సంవత్సరాల లోపు బాలబాలికలు (అనాథ, వదిలివేయబడిన, స్థోమత లేని తల్లిదండ్రులు) చట్టప్రకారం దత్తత ప్రక్రియలోకి తీసుకువచ్చి, జిల్లా కలెక్టర్ ద్వారా కారా నిబంధనల మేరకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలు లేని దంపతులు వెబ్ సైట్ ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలను దత్తత తీసుకోవచ్చని, దత్తత ప్రక్రియ గురించి అంగన్వాడీ టీచర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, శిశు గృహను సంప్రదించాలని, దత్తత ద్వారా ఇట్టి అవకాశాన్ని పిల్లలు లేని దంపతులు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిపిఓ విష్ణు వందన, ప్రొటెక్షన్ అధికారిణి సోని తదితరులు పాల్గొన్నారు.




# రైల్వే లైన్‌పై రైల్వే మంత్రికి ఎంపీ నామ లేఖ

**మొదటి పేజీ తరువాయి..**

రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యనైనా సహించేది లేదని, అడ్డుకుని తీరుతామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా ప్రజలకు హాని, నష్టం కలిగించే ఈ రైల్వే లైన్ ను రైతులతో కలసి అడ్డుకొని తీరుతామని నామ లేఖలో కేంద్ర మంత్రికి స్పష్టం చేశారు. ఇప్పటికే జాతీయ రహదారులు,ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు ఈ కొత్త రైలు మార్గం వల్ల అరకొరగా ఉన్న కొద్దిపాటి విలువైన భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని లేఖలో పేర్కొన్నారు. రైలు మార్గం ప్రతిపాదించిన ఏరియాల్లోని భూములు ఎంతో విలువైనవని, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు భూముల్లో ఉన్నాయని నామ తెలిపారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల జరిగిన దిశ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను ఆ సమావేశంలో రైల్వే అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ తమకు అవసరం లేదని తాను ఖరాఖండిగా రైల్వే మంత్రికి నామ స్పష్టం చేశారు. గతంలో నాగార్జున సాగర్ ,జాతీయ రోడ్లు, బైపాస్‌ల అభివృద్ధికి విలువైన భూములను రైతులు త్యాగం చేశారు. మళ్లీ ఇప్పుడు అందుకు రైతులు సిద్ధంగా లేరని లేఖలో నామ స్పష్టీకరించారు. ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా పరిశీలించి, ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్ నుంచి ఖమ్మం జిల్లాను మినహాయించాలన్నారు. రైతుల విలువైన భూములు, జన సామర్థ్యం ఉన్న గ్రామాల మీదుగా కొత్త రైల్వే లైన్ ఏ విధంగానూ శాస్త్రీయం



కాదన్నారు.ప్రతిపాదిత రైల్వే మార్గంలో ఎకరం కోట్లలో ఉందన్నారు. వ్యవసాయ క్షేత్రాలు, నివాస ప్రాంతాలు, విలువైన ప్లాట్ల గుండా రైల్వే లైన్ వేస్తే భూసేకరణ, ఖరీదైన ఆస్తులకు పరిహారం చెల్లించడం కూడా పెనుభారంగా మారుతుందని పేర్కొంటూ ఈ విషయంలో పునఃపరిశీలన చేయాలని నామ నాగేశ్వరరావు కేంద్ర మంత్రిని కోరారు.

## పార్లమెంట్‌లో మాట్లాడతా..?

ఈ నూతన రైలు మార్గం వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగానికి జరుగుతున్న నష్టం వివరాలతో పాటు ఇతర అన్ని అంశాలను పార్లమెంట్ సాక్షిగా వర్షాకాల సమావేశాల్లో కేంద్రం దృష్టికి తీసుకెళతానని నామ తెలిపారు. కేంద్రానికి సమస్యను వివరించి, రైల్వే లైన్ ను జిల్లా బయట నుంచి నిర్మించేలాకేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తానని నామ నాగేశ్వరరావు చెప్పారు.



## టిఎల్ పేటలో కనిపించిన వింత పాము

**ఏన్కూరు జులై 10 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం టిఎల్ పేట గ్రామంలో సోమవారం వింత పాము కనిపించిన సంఘటన ఇది. ఆ గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి పరిసరాల్లో గంధ సింధూరం రంగులో ఉన్న పాము కనిపించింది. పాము దగ్గరికి పలువురు వెళ్లి చూస్తున్నప్పటికీ అది ఏమాత్రం కదలడం మెదలడం లేదు. ముందు వెనుక చివరి భాగాలు సిమెంట్ రంగులో ఉన్నాయి. మిగతా శరీర భాగమంతా గంధం సింధూరం రంగులో ఉంది. తాము ఇలాంటి పామును గతంలో ఎన్నడు చూడలేదని పలువురు తెలిపారు. అయితే ఈ పామును క్షేమంగా ఊరి బయట వదిలేశారు. ఈ పామును పలువురు ఆసక్తిగా చూశారు




## పంచాయతీ కార్మికుల సమ్మె ఉధృతం

### పలువురి సంఘీభావం

**ఏన్కూరు జులై 10 (విజయం న్యూస్)**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను ఉధృతం చేశారు. సోమవారం ఏన్కూరులో వారంతా ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేసుకుంటూ ప్రధాన సెంటర్ వరకు ర్యాలీజరిపారు. ఈ సమ్మెకు ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోపల శ్యామల, ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్, లక్ష్మ నాయక్,వేముల రమేష్, ఆరెం రామయ్య, కోపల రామారావు తదితరులు తమ సంఘీభావం తెలిపారు.

## యూసీసీ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

### సీఎం కేసీఆర్ నిర్ణయానికి సెల్యూట్ : మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వందంగా తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) బిల్లును వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మద్దతు తెలిపారు. దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం, ఉమ్మడి పౌర స్మృతి ( యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని, విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి.. యుసిసి బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరించే ప్రజలు అయోమయానికి గురికాకుండా సిఎం కేసీఅర్ స్పష్టమైన విధానాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. తెలంగాణలో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పాబ్బం గడుపుకుంటున్న బిజెపి ప్రభుత్వంకు ప్రజలు తగిన రీతిలో బుద్ది చెబుతారని చెప్పారు.

# పొంగులేటి పిచ్చి కూతలు కుస్తే.. ఖబడ్దార్

### ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడితే మంచిది

### మంత్రిపై విమ్మర్శలు చేస్తే ఊరుకునేది లేదు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



నిన్న ఖమ్మం నగరంలో పలు సమావేశాల్లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిచ్చి కూతలు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా లపై ఖమ్మం బీఆర్ఎస్ మైనారిటీ భాగం నాయకులు ద్వజమెత్తారు. వీడియోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజ్ఉద్దీన్, కార్పొరేటర్ మక్బూల్, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ, నాయకులు ఎస్ కె ముక్తార్, మజీద్, ముజాహిద్, మెహబూబ్ అలీ, షేక్ షకీన, షంశుద్దిన్ మాట్లాడారు.. మీ స్థాయి మరిచి మంత్రి పువ్వాడ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక్కడ చూస్తూ ఊరుకోవడనికి సిద్దంగా లేమన్నరు.పిచ్చి పిచ్చి కూతలు, పొంతనలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఈసారి గెట్టిగానే సమాధానం చెబుతానని హెచ్చరించారు. ప్రజా సేవలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గడచిన 9 సంవత్సరాల్లో ఖమ్మం నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో చూశారుగా.. ఇంకా మీరొచ్చి కొత్తగా మీరు చేసేది ఏముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీతో కలిసి ఉన్న వారికే మళ్ళీ కండువాలు కప్పుకున్న వారినే చేర్చుకుని చేరికలు అని పేర్లు పెట్టుకోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఎవరు సిద్దంగా లేరని, చేర్చుకున్న వారు పేర్లు ఎందుకు వెల్లడించలేదన్నారు. వార్డు స్థాయికి ఎక్కువైన వ్యక్తి ముస్తఫా కనీసం సమాజంలో వ్యక్తిగా ఉన్న వాడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని, అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారని, తప్పుడు పనులు చేస్తే కేసులు పెట్టరా..? నేరాలు చేస్తే కేసులు పెట్టరా..? ప్రజలకు ఇబ్బందులు కలిగించి వారిని మోసగిస్తే కేసులు పెట్టారు అని ప్రశ్నించారు. మిమ్మల్ని ప్రజలు ఈసడించుకుంటుంటే.. ఎందుకు పాకులాడుతురో ప్రజలకే అర్దం కాట్లేదన్నారు. మీ గడియారం లో టైం ఎప్పటికీ రాదు.. బ్రమల్లో జీవించడం మానేసి వాస్తవం లోకి రండి.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల గుండెల్లో ఉంది.. దాన్ని వేరు చేయాలనే మీ ప్రయత్నం వృధా.. వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు చేపట్టిన వాడ వాడ పువ్వాడ తో అనేక సమస్యలు సమసిపోతాయి.. చిన్న చిన్నవి, దీర్ఘకాలిక సమస్యకు సైతం పూర్తిగా పరిష్కరిస్తున్నారు మంత్రి పువ్వాడ.. దాన్ని అడ్డుకుంటాం అని అంటున్నారు.. మీకు మేము కాదు ప్రజలు ఉరికించి కొడతారు. మీ ఇష్టం ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు చేపట్టిన వాడ వాడ పువ్వాడ తో అనేక సమస్యలు సమసిపోతాయి.. చిన్న చిన్నవి, దీర్ఘకాలిక సమస్యకు సైతం పూర్తిగా పరిష్కరిస్తున్నారు మంత్రి పువ్వాడ.. దాన్ని అడ్డుకుంటాం అని అంటున్నారు.. మీకు మేము కాదు ప్రజలు ఉరికించి కొడతారు. మీ ఇష్టం కార్యక్రమంలో మేయోర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దటి లేకుండా చూడండి

### వర్షాలు కురవని పరిస్థితుల్లో రైతులకు అవగాహన కల్పించండి

### అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, జూలై 10(విజయంన్యూస్):**



తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో త్రాగునీరు, సాగునీటి పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుతుపవనాల ఆలస్యం, వర్షాలు సాధారణం కంటే తక్కువ కురవడంతో జిల్లాలో త్రాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 105 మిమి. లకు గాను గత సంవత్సరం 110 మిమి. కురిస్తే, ఈ సంవత్సరం 50 మిమి. మాత్రమే కురిసిందని, జూలై లో కూడా ఈ రోజుకు 80 మిమి. లకు 40 మిమి. కురిసిందని ఆయన తెలిపారు. సింగరేణి, మధిర మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా, మిగతా మండలాల్లో సాధారణానికి 50 శాతం లోపే నమోదైనట్లు ఆయన అన్నారు. వచ్చే 4 రోజుల్లో వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2.5 మిమి. వర్ష సూచన లున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న రిజర్వాయర్లలలో నీటి నిల్వల మేరకు త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత నిస్తూ, సాగునీటికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటెక్ వెల్ లలో పూడిక తీసి, నీటి సామర్థ్యం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ నెలాఖరు వరకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. మండలం, పంటల వారిగా కార్యా చరణ చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి, ముందస్తుగా గైడ్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ని ఎకరాల్లో నారుమడులు ఉన్నవి, ఇప్పటికే ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేపట్టింది అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నర్సరీలు ఎండిపోతే, రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఉద్యానవన పంటలు ఎంతమేర సాగునీటి వనరులు ఉన్నవి, ఎంత మేర ఎన్ఎస్పిపై ఆధారపడుతున్నది వివరాలు సమర్పించాలన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల్లో ఎటువంటి కార్యాచరణ చేసింది, ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుని గత అనుభవాల దృష్ట్యా సమస్యలను అధిగమించడానికి కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సదాశివ, ఇర్రిగేషన్ ఎస్ఇ ఆనంద్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఇర్రిగేషన్, మిషన్ భగీరథ ఇఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్పి క్యాంప్ పట్టణ ప్రకృతి వనంలో హరితహారం

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం స్ఫూర్తి వాకర్స్ సంయుక్తంగా

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం మరియు స్ఫూర్తి వాకర్స్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఎన్ఎస్పి క్యాంప్ పార్క్ నిర్మల్ హృదయ స్కూల్ ప్రక్కన గల పట్టణ ప్రకృతి వనం నందు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ పూనకొల్లు నీరజ పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన హరితహారం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం పచ్చదనంతో నిండి ప్రకృతి వనరులతో కన్నుల విందుగా కనిపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని పేర్కొన్నారు . నాటిన ప్రతి మొక్కను మన కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ప్రకృతి పచ్చదనంగా ఉన్నప్పుడే సకలంలో వర్షాలు పండి పంటలు బాగా పండుతాయి అని గుర్తు చేశారు. నగరానికి అతి సమీపంలో ఉన్న ఎన్ఎస్పి క్యాంప్ పట్టణ ప్రకృతి వనమును మరింతగా అభివృద్ధి చేయడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి వాకర్స్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు సాయంకాలం మహిళలు, వృద్దులు మరియు పిల్లలు వాకింగ్ చేయుటకు



లైట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కావున వాకింగ్ ట్రాక్ పై లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగే ఓపెన్ జిమ్ము కావాలని, గ్రౌండ్ చుట్టూ వేసిన మొక్కలకు వాటర్ సదుపాయం కోసం వాటర్ పైప్ లైన్ ను నిర్మించాలని, మొక్కలు సంరక్షణ కొరకు చుట్టూ ఫెన్సింగ్ మరియు గ్రౌండ్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించుటకు వాచ్మెన్ ను నియమించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు కోటేరు వెంకటరెడ్డి, కార్యదర్శి పోతనబోయిన ముత్తయ్య, కోశాధికారి పాలడుగు నాగేశ్వరరావు, పీడీజీ మల్లాది వాసుదేవ్, సాంబశివరావు, కాళ్ళ పాపరావు, మేకల బిక్షమయ్య మరియు కార్పొరేటర్లు బుర్రి వెంకట్, రాపర్తి శరత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి:సిఐటియు

**ఏన్కూరు జూలై 10 (విజయం న్యూస్)**

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పరిష్కరి ంచాలని ఏన్కూరులో సోమవారం ర్యాలీ నిర్వహించి,ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు వంట చేసి పెడుతున్న ప్రభుత్వం వారి పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నెలకు 1000 రూపాయలు వేతనం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఆవేదన వ్యక్తం




చేశారు అరకొరకుగా ఇచ్చి కమ్మటి భోజనం వండి పెట్టమంటే కార్మికులు ఎక్కడ నుండి తెచ్చి పెట్టాలని అన్నారు ఈరోజు టమాటా రేటు 150 నుండి 200 రూపాయలు ఉంటే టమాటా తెచ్చి పిల్లలకు కూర చేసి పెట్టాలని మెనూలో రాస్తున్నారు ఇది ఎక్కడ న్యాయం ఇచ్చేదేమో రూపాయి 20 పైసలు పిల్లవాడికి రుచికరమైన భోజనం పెట్టాలంటే ఏ విధంగా సాధ్యపడుతుందని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు కోడి గుడ్డు ధర ఆరు నుంచి ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం మాత్రం కోడి గుడ్డుకు మూడు రూపాయలు ఇస్తుందని అవి కూడా సంవత్సరకాలంగా రావడంలేదని ప్రభుత్వం కోడిగుడ్లు సప్లై చేయాలని ఉప్పులు పప్పులు ప్రభుత్వమే సప్లై చేస్తే కనీస వేతనం కార్మికులకు ఇస్తే వారు పిల్లలకు రుచిగా వండి పెడతారని ఆయన అన్నారు. కార్మికుడు చనిపోతే వారికి ఎటువంటి భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం రెండు జతలు యూనిఫాం ఇవ్వాలని బడ్జెట్లో కోడిగుడ్లకు వేరే కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సండే మంగమ్మ మరియమ్మ సంగమ్మ ముసలమ్మ కుమారి జ్ఞానమ్మ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మానుకొండ రాధా కిషోర్‌కు ఎంపీ నామ పరామర్శ

## శ్రీధర్ మృతికి నామ సంతాపం

**ఖమ్మం, జూలై 10(విజయం న్యూస్):**

ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ గుండెపోటు తో మృతి చెందడం పట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం ప్రకటించారు. విషయం తెలియగానే ఎంపీ నామ మానుకొండ రాధా కిషోర్ కు ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మానసిక స్థైర్యాన్ని కల్పించాలని, శ్రీధర్ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు.



# ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ సెర్టిఫికేట్ అందుకున్న తుళ్లు బెళ్ళు సునీత

**బూర్గంపహాడ్, జూలై 10(విజయం న్యూస్)**

వ్యక్తిత్వ వికాస శిక్షణా రంగంలో ఇంపాక్ట్ సంస్థ నుండి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా తుళ్లుబెళ్ళ సునీత శిక్షణ పూర్తి చేసుకొని ట్రైనర్ గా అర్హత సాధించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు ఉచిత యోగా మెడిటేషన్ మోటివేషనల్ క్లాస్‌లు గత 2 సంవత్సరాలుగా ఆమె నిర్వహిస్తున్నారు. అయితే ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంపా నాగేశ్వరరావు ఇంపాక్ట్ ఫౌండేషన్ నుంచి ట్రైనింగ్ అయితే మోటివేషనల్ స్పీకర్‌గా ఇంకా నైపుణ్యతను పెంపొందించుకొని విద్యార్థిని విద్యార్థుల్లో మరింత మార్పులు తీసుకొని రావాలనే సదుద్దేశ్యంతో ఎందరో సాధారణ వ్యక్తులను అసాధారణ ప్రతిభ గల వ్యక్తులుగా తీర్చిదిద్దిన ప్రముఖ సైకాలజిస్ట్ ఇంపాక్ట్ సంస్థ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్‌లో భాగంగా నిర్వహించబడుతున్న ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ 108 వ బ్యాచ్ ఇంపాక్ట్ సర్టిఫైడ్ కోర్స్‌ను ఖమ్మం జిల్లా ఇంపాక్ట్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మారోజు రమేష్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌లు ఆకుల వెంకటేశ్వర రావు,యాదగిరి నవాబ్ పాషా,ఆశ ఆధ్వర్యంలో 28 రోజులు ఆన్లైన్ తరగతులు రెండు రోజులు ఖమ్మం బాలాజీ ఎస్టేట్స్ లో ఆఫ్ లైన్ తరగతులు నిర్వహించినందున వీరి ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచేలా మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు




ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తానని పేర్కొనారు.

# నీచ రాజకీయాలు పొంగులేటి నైజం




**మొదటి పేజీ తరువాయి..**

అవి మానుకుంటే వారికి మంచిదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హితవుపలికారు. వాడల్లో పువ్వాడ ఉండడని చెబుతున్న పొంగులేటికి ఒక విషయం తెలియకపోవచ్చన్నారు. పువ్వాడ.. వాడల్లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నాడని, అది తెలిసిన మీరు భయంతో గుండెలు బాదుకుంటున్నరని విమర్శించారు. పువ్వాడ నామకరణం ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. ఖమ్మం నగరంలో 50ఏళ్ల నుంచి ఈ పేరు మారుమోగుతుందని, ఈ పేరు ఒక బ్రాండ్ అని అన్నారు. పువ్వాడ నాగేశ్వరరావు నుంచి పువ్వాడ అజయ్ వరకు ప్రజలకు సేవ చేస్తూ ప్రజల కోసం అంకితమైయ్యామని, కొందరిలా డబ్బుల కోసం వచ్చినవాళ్లం కాదని అన్నారు. కొందరు వక్ర బుద్దితో ఖమ్మంలో నీచ రాజకీయాలు చేస్తున్నారని, సభ్యసమాజం తలదించుకునే విధంగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజల్లో మీరే పలచన అవుతారని గుర్తుంచుకోవాలన్నారు.

### ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలి

రోడ్లపై వాహనాలు నడుపుతున్న ప్రతి యువకుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతుంది. వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో ప్రమాదాల నివారణ కోసం పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రలను సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే కాలంలో వాహనాలు విపరీతంగా పెరిగాయని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు లైసెన్స్ పొందాలని కోరారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకోని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు.అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు నేను చేసిన అనేక కార్యక్రమాల్లో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో అనేక పనులు పరిష్కరించపడ్డాయని, వాడ వాడలో పువ్వాడ ఉండడు అని పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అవి మానుకుంటే మంచిదన్నారు. పువ్వాడ.. వాడల్లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నాడని, అది తెలిసిన మీరు భయంతో గుండెలు బాదుకుంటున్నరని విమర్శించారు. కొందరు వక్ర బుద్దితో ఖమ్మంలో నీచ రాజకీయాలు చేస్తున్నారని, సభ్యసమాజం తలదించుకునే విధంగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజల్లో మీరే పలచన అవుతారని గుర్తుంచుకోవాలన్నారు. మొత్తం నేడు 103 మంది స్లాట్ బుక్ చేసుకోగా, 156 మందికి ఎల్ఎల్ఆర్ ధృవ పత్రలను అందజేశారు. నేటి వరకు మొత్తం 259 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీవో కిషన్ రావు, జిల్లా ఆర్టీవో మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవీఐ వరప్రసాద్, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ లు నాగండ్ల కోటేశ్వరరావు, సర్పంచ్ మెంటెం రమారావు, దొరెపల్లి శ్వేత, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, పల్వంచ కృష్ణ, తన్నీరు శోభారాణి, తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

# చిన్నారులను చిదిమేసిన కసాయితండ్రి

**మొదటి పేజీ తరువాయి..**

కాదుకాదు.. అంతకంటే ఎక్కువ బూతు ఉన్న ఆయనకు తక్కువే.. కడుపార కని, కష్టమోనష్టమో చాది పెద్దచేసిన తండ్రి కన్నబిడ్డలను కసాయికంటే హీనంగా పొట్టన బెట్టుకున్న పాపాత్ముడు వాడు.. చిన్నారులను తన చేతులతో చిదిమేశాడు.. గొంతు నులుమి, గోడకేసి కొట్టి, దుప్పట్లో కట్టేసి చంపేశాడు. మద్యం మత్తులో ఉన్న ఈ దుర్మార్గుడు ఇద్దరు ఆడబిడ్డలను నిలువున పొట్టనపెట్టుకున్నాడు.. దీంతో మగ,ఆడబిడ్డలిద్దరికి చిన్న వయస్సులోనే నిండునూరేళ్ల నిండిపోయాయి. కుటుంబమంతా శోకసముద్రంలో మునిగిపోయారు.. ఈ విషాదకర సంఘటన మధిర నియోజకవర్గంలో చోటు చేసుకుంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, మధిర మండలం, రాయపట్నం గ్రామానికి చెందిన పార్శపు శివరాంగోపాల్, ఏసుమణి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి రామకృష్ణ( 7) , ఆరాధ్య (6) సంతానం. ఆ చిన్నారులిద్దరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. శివరాంగోపాల్ మద్యం తాగుతూ భార్యను కొడుతూ చికాకు చేస్తుండేవాడు. పనిచేసిన డబ్బులను మద్యానికే పరిమితం చేసేవాడు. మద్యానికి నిండుగా బానిసైయ్యాడు. అనేక నేరపూరిత కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలే జైలు శిక్ష అనుభవించిన శివరాంగోపాల్ ఇటీవలే బయటకు వచ్చాడు. తిరిగి మళ్లీ మద్యానికి బానిసైయ్యాడు. ఎంత చెప్పిన వాడి బుద్ది కుక్కతోక వంకర అన్నట్లుగా మారింది. పదేపదే అదే పనిచేస్తుంటే భార్య మందలించింది.ఆయన మారలేదు. ఈ క్రమంలో ఇద్దరు భార్యభర్తల నడుమ పంచాయతీ అయింది. ఇద్దరు మధ్య తరుచుగొడవలు అవుతుండేవి.

### గొంతునులుమి చంపేసిన కసాయితండ్రి

శివరాంగోపాల్ సోమవారం బాగా మద్యం తాగి ఇంటికి వచ్చాడు. భార్యలేని సమయం చూశాడు. ఇద్దరు చిన్నారులను పాఠశాల నుంచి తీసుకొచ్చాడు. ఒకరి తరువాత ఒకరి గొంతు నులిమాడు. చనిపోయారో లేదో అని చూసి నేలకేసి బలంగా కొట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అనంతరం ఇద్దర్ని ఇంట్లో ఉన్న దుప్పట్లో చుట్టేసి ఒక మూలకు పెట్టాడు. తన పిల్లలు కనిపించడం లేదని కొద్ది సేపు హై డ్రామా క్రియేట్ చేశాడు. ఇంట్లో నుంచి చిన్నగా తప్పుంచుకున్నాడు. ఈ లోగా కుటుంబ సభ్యులు, భార్య ఏసుమణి తమ పిల్లలను వెతకడం ప్రారంభించింది. వీధుల్లో, గ్రామంలో మొత్తం తిరిగి చూశారు. అయినప్పటికి ఫలితం లేకపోవడంతో తన ఇంట్లో మరోసారి వెతగ్గా ఇద్దరు పిల్లలు దుప్పట్లో ఉన్నారు. స్థానికులు వెంటనే వారిఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికి చనిపోయారని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు బోరుమన్నారు. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు తండ్రి కోసం వెతికారు. కానీ ఫలితం లేకపోయింది. తండ్రి పరారిలో ఉన్నాడు. అయితే మధిరలోని ఓ ఆసుపత్రి వద్ద చిన్నారులను పట్టుకుని కుటుంబ సభ్యులు, తల్లి రోదిస్తున్న తీరు చూస్తే కంటతడి పెట్టాల్సిందే. గుండెలు చెరువైయ్యాయి. రాయపట్నం గ్రామమంతా విషాదంలోమునిగిపోయింది. ఊరుఊరంతా ఆ సంఘటన స్థలం వద్దకు వచ్చి చిన్నారులను చూసి కన్నీరుమున్నీరైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మధిర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. తండ్రి కోసం గాలింపు చేపట్టారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# నిన్న వేడుక.. నేడు విషాదం

మానుకొండ రాధాకిషోర్ రెండవ కుమారుడు శ్రీధర్(31) అకాలమరణం చెందాడు. గుండె పోటు ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం ఉదయం శ్రీధర్ జిమ్ కు వెళ్లి సుస్థిగా ఉందని జిమ్ చేయకుండానే ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికొచ్చిన కొద్దిసేపటికే ఛాతి లో నొప్పి వస్తుందని చెబుతూనే ఇంట్లో కుప్ప కులిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. శవపరీక్ష అనంతరం శ్రీధర్ ను రాధాకిషోర్ ఇంటికి తీసుకొచ్చారు. ప్రజల దర్శనార్థం ఇంటివద్దనే పార్థివదేహాన్ని ఏర్పాటు చేశారు.

నిన్న వేడుక.. నేడు విషాదం

మానుకొండ రాధాకిషోర్ నివాసంలో ఆదివారం తన పెద్ద కుమారుడికి కుమారుడు బారసాల కార్యక్రమం జరిగింది. అంగరంగ వైభవంగాఈ వేడుకను జరుపుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యనాయకులు ఈ వేడుకకు



హాజరైయ్యారు. బారసాల కార్యక్రమం కు మాజీ మంత్రి రేణుక చౌదరి హాజరు అయ్యి వెళ్ళారు.రేణుక చౌదరికి మృతుని తండ్రి రాధా కిషోర్ ముఖ్య అనుచరుడు గా వున్నారు. అంతటి పెద్ద ఎత్తున్న జరగ్గా, గంటల వ్యవధిలోనే మరసటి రోజు సోమవారం మానుకొండ రాధాకిషోర్ కుటుంబానికి తీర్చలేని విషాదం సంఘటన జరిగింది. ఇదిలా ఉండగా నిన్న గరికపాటి నాగరాజు అనే 32 సంవత్సరాల వ్యక్తి గుండెపోటు తో మృతి చెందాడు. ఇలా వరుసగా రెండు రోజుల్లో ఇద్దరు యువకులు గుండె పోటు తో మృతి చెందడంతో యువత ఆందోళన చెందుతున్నారు.

### శ్రీధర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రాధా కిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ అకాల మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బలపేటలోని వారి నివాసంలో ఉంచిన శ్రీధర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అతి చిన్న వయసులో గుండె నొప్పితో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మనుకొండ రాధా కిషోర్ కుటుంబాన్ని మంత్రి పువ్వాడ ఓదార్చారు. శ్రీధర్ ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

### మానుకొండ రాధాకిషోర్ కుమారుడి మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది - మాజీమంత్రి సంభాని

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్ ద్వితీయ కుమారుడు ఈరోజు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుకి గురై అకాలమరణం చెందిన మానుకొండ శ్రీధర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసిన మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఉన్నత భవిష్యత్ ఉన్న మానుకొండ శ్రీధర్ మరణవార్త విని చాలా దిగ్భ్రాంతి చెందానని, అత్యంత బాధాకరమైన విషయమని తెలుపుతూ వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేసారు.

### నివాళ్లు అర్పించిన మాజీ కేంద్రమంత్రి రేణుక

ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ చిన్న కుమారుడు శ్రీధర్ (32) గుండె పోటు తో స్వర్గీయులైనారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, వారి నివాసానికి చేరుకొని శ్రీధర్ పార్థివదేహానికి, పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కేంద్రమాజీ మంత్రి రేణుక చౌదరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోన్లో పరామర్శించారు. ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి గోపాల్ రెడ్డి పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్ తదితరులు నివాసానికి వెళ్లి



పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

# 'పాలేరు'లో 75 గ్రామాలకు నీళ్లు బంద్




- మిషన్ భగీరథ నుంచి 75 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిపివేత
- ప్రకటించిన మిషన్ భగీరథ అధికారులు
- భయాందోళనలో పాలేరు, మధిర నియోజకవర్గ ప్రజలు

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు జలాశయం అడుగుంటింది.. 23 అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టంకు గాను 7 అడుగులకు చేరడంతో డెడ్ స్టోరేజీకి చేరింది. దీంతో సాగునీటితో పాటు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మూడు జిల్లాలకు తాగునీటిని అందించే ఈ పాలేరు జలాశయంలో నిల్వ ఉన్న నీటిమట్టం రోజురోజుకు తగ్గుముఖం పట్టడంతో అధికారులు, ప్రజలు భాయందోళన చెందుతున్నారు. ఒక వైపు వర్షాలు రాక, మరో వైపు ఎగువ రాష్ట్రాల్లోని క్రిష్ణమ్మ ప్రాజక్టుల్లో నీరు నిల్వ లేకపోవడంతో పాలేరు జలాశయంకు ఎగువ నుంచి నీళ్లు వచ్చే అవకాశం లేదు. ఫలితంగా పాలేరు జలాశయం మరింతగా ఎండిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే 7అడుగులకు పడిపోయిన నీటిమట్టం, ఇలాగే కొనసాగితే 6 అడుగులకు నీటిమట్టం పడిపోయి చరిత్ర సృష్టించే



అవకాశం ఉంది. 1962లో పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం చేసిన నాటి నుంచి నేటి వరకు 1982, 2004లో రెండు సార్లు 6 అడుగులకంటే తక్కువగా నీటిమట్టం పడిపోయింది. ఆ తరువాత ఇప్పుడు అదే పరిస్థితి ఏర్పడనుంది. మరికొద్ది రోజుల పాటు వర్షాలు రాకపోతే కచ్చతంగా 5 అడుగుల కంటే తక్కువ నీటిమట్టం పడిపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అదే జరిగితే పాలేరు జలాశయం చరిత్రలోనే అతితక్కువ నీటిమట్టంపడిపోయిన సంవత్సరంగా గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

## సాగు, తాగునీటికి ఇబ్బందులు

అందరు అనుకున్నట్లుగానే జరిగింది.. పాలేరు చెరువులా నీళ్లు ఇంకిపోతున్నయ్.. ఇలాగే కొనసాగితే తాగేందుకు మంచినీళ్లు కష్టమే..? మిషన్ భగీరథ కాలువకు నీళ్లు అందటం లేదు.. మోటర్లకు నీళ్లు అందడం లేదు. దీంతో సుమారు ఒక వారం రోజుల పాటు మిషన్ భగీరథ ప్రాజెక్టు నుంచి 75 గ్రామాలకు తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. పాలేరు నియోజకవర్గం లోని 50 గ్రామాలు, ముదిగొండ మండలంలోని కొన్ని గ్రామాలకు మొత్తం 75 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి ఆదివారం వరకు వారం రోజుల పాటు పాలేరు జలాశయంలో కాలువలు తవ్వాల్సి ఉంటుందని, ఆ తరువాత నీటిని ఇన్ టెక్ వెల్ వరకు తీసుకొచ్చి ప్రజలకు నీటిని సరఫరా చేస్తామని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు ఖమ్మం సబ్ డివిజన్ మిషన్ భగీరథ డీఈ ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో కూడా ప్రకటించారు. వారం రోజులు నీళ్లు రాకపోతే గేట్ల సారు అని అడిగితే పాలేరు చెరువుల నీళ్లు రోజురోజుకు ఇంకిపోతున్నాయని, చెరువులో కాలువ తీస్తే ఆ కాలువ కూడా నీళ్లు అందడం లేదని అన్నారు. అందుకే ఐదారు రోజుల తరువాత ఇంకోంచం కాలువ తవ్వి కాలువలోకి నీళ్లు తేస్తామని తెలిపారు. అప్పటి వరకు ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనని, మీషన్ భగీరథ అధికారులకు, ఉద్యోగులకు సహాకరించాలని మిషన్ భగీరథ డీఈ కోరారు. ఒక వైపు ఆనలు రాక, పంటలు పండక రైతులు ఆయోమయంగా ఉంటే, మరో వైపు పాలేరు చెరువులా నీళ్లు ఇంకిపోయి తాగేటందుకు నీళ్లు కాడా రాకపాయే.. ఆరం రోజులు నీళ్లు రాకపోతే ప్రజలేం కావాలే అని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. సర్కార్ ముందుచూపు లేకపోతే గిట్లే ఉంటదని మస్తు గర్రమైతున్నరు ప్రజలు.. పోయేనేడాది పాలేరు చెరువులా మస్తు నీళ్లు వచ్చుండే..? మూడు, నాలుగు సార్లు పాలేరుజలాశయం అలుగు పడిందని, చాలా నీళ్లు కిందికి వేస్తుగా విడుదల చేశారు. కాలువలకు మస్తుగా పంపించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆనాటి నుంచి నీటిని పొదుపుగా వాడుకుంటే బాగుండేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచులకు తప్పని ఇక్కట్లు

మిషన్ భగీరథ పథకం ద్వారా సుమారు75 గ్రామాలకు తాగునీటిని అందించకుండా నిలిపివేస్తున్నారని తెలుసుకున్న ప్రజలు గగ్గోలు పెడుతున్నరు. వారం రోజులు నీళ్లు రాకపోతే మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే వారం నుంచి పది రోజుల పాటు మంచినీళ్లు రాకపోతే కచ్చితంగా గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులపై భారం పడే అవకాశం ఉంది. సుమారు 75 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిపివేస్తుండటంతో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులపై కచ్చితంగా భారం పడే అవకాశం ఉంది. సర్పంచులు లేదా అధికార పార్టీ ప్రజాప్రతినిధిలు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే సీఎం కేసీఆర్ పరిపాలనలో అనేక పనులు చేసిన సర్పంచులకు బిల్లులు సరైన సమయంలో రాకపోవడంతో తీవ్ర నష్టాల్లో ఉన్నారు. అలాగే జనరల్ ఫండ్ కూడా గ్రామ పంచాయతీల్లో లేదు. దీంతో సర్పంచులు స్వంత ఖర్చులతో తాగునీటిని అందించాల్సి ఉంటుంది. మరీ సర్పంచులు మరి ఆరం రోజుల పాటు ఊళ్లల్లా జనం ఏం చేయలనో ఏమో..? చూద్దాం భవిష్యత్ లో ఏం జరగబోతుందో..?

---

# గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో

- ప్రజలకు చేరవేస్తున్న మట్టా దంపతులు
- కాంగ్రెస్ ను గెలిపించాలని కోరుతున్న మట్టా

(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)

గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం మట్టా దయానంద్ దంపతులు కల్లూరు మెయిన్ రోడ్‌లోని ఇరువైపులా షాపులకు వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలు పంచి వ్యాపారస్తులకు వివరించారు. ఉదయం10గంటలనుండి మధ్యాహ్నం వరకు సుమారు 200 మంది కార్యకర్తలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మట్టా దంపతులు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,దామల సురేష్ బాబు, దారా రంగ(కాంగ్రెస్ రంగా), నల్లగట్ల పుల్లయ్య,మట్టా అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





---

# కాంగ్రెస్ నేత వీరభద్రంకు మాతృవియోగం

## ఎర్రబోయిన భద్రమ్మకి నివాళులు కాంగ్రెస్ నాయకులు

(కూసుమంచి-విజయంన్యూస్)



పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబోయిన వీరభద్రం మాతృమూర్తి అనారోగ్యంతో మరణించిన ఎర్రబోయిన భద్రమ్మ భౌతిక దేహానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, యువజన నాయకుడు చరణ్ రెడ్డి పూల మాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎర్ర బోయిన భద్రమ్మ అనారోగ్య కారణాల మరణించిన వారి భౌతిక గాయాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల సీనియర్ నాయకులు మహమ్మద్ హాఫీజ్, జిల్లా బీసీ సెల్ నాయకులు దాసరి వెంకన్న, జిల్లా నాయకులు ఎర్రబోలు శ్రీనివాస్, ఎర్రబోలు సూర్యనారాయణ, బెల్లంకొండ కిరణ్, మాధవరెడ్డి, చెన్ను వెంకటరమణ, లచ్చు నాయక్, మంచా నాయక్, బాసు నాయక్, వినోద్, లింగన్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.